# స్ట్రాంగ్ రూంలకు ఈవీఎం యంత్రాల తరలింపు

జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



3 లో..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 22, ఏప్రిల్ 2024




# నా గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి

నామ నాగేశ్వరరావు

2 లో..

- పార్లమెంట్ లో ప్రజా గొంతుకనై ప్రశ్నిస్తా..నామ
- తెలంగాణ ప్రయోజనాలు కోసం గెలిపించండి...
- ఐదేళ్లు కార్యకర్తలకు అండగా ఉంటా...నామ
- సింగరేణి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లిఏప్రిల్ 21) మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో ఆదివారం మండల టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ అన్నారు.పార్లమెంటు ఎలక్షన్స్ సందర్భంగా నామ నాగేశ్వరరావు నేర్పించాలని కారు గుర్తుపై ఓటు వేసి మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని వైరా మాజీ ఎమ్మెల్యే అన్నారు.

## ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయాలి

ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి వి.పి గౌతమ్



2 లో..

## అకాల వర్షంతో తడిసి ముద్దయిన మక్కలు



2 లో..

## జిల్లాలో దయాకర్ రెడ్డి పర్యటన

- మమత రోడ్డులో ఆరా డ్యాన్స్ స్కూల్ ప్రారంభం
- పలు వివాహ వేడుకలకు హాజరు



2 లో..

## ఎవరి దాహం తీర్చటానికి...?

- రోజుకు 40 నుండి 50 వేల లీటర్ల నీరు వృదా
- త్రాగు నీరందక గొంతెండుతున్న పల్లెలు
- కంపెనీ దెబ్బకు మరో బెంగుళూరుగా మారనున్న సత్తుపల్లి
- కోట్లలో కంపెనీ టర్నోవర్
- భూగర్బ జలాల్ని జలగలా పీల్చుతున్న వైనం
- ఇదెక్కడి న్యాయమంటున్న మేదావులు,ప్రజలు
- అధికారులు పర్యవేక్షణ ఏమైనట్లు



2 లో..

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** వేసవి కాలం వచ్చిందంటే తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటాయి పల్లెల్లు, గుక్కెడు నీటి కోసం వందల కిలో మీటర్లు ప్రయాణిస్తాయి మూగ జీవాలు.అటు ప్రజల దాహం తీరక,ఇటు మూగ జీవాలకు గుక్కెడు నీళ్ళు దక్కక అల్లాడి పోతున్న తరుణంలో రోజుకు 40 నుండి 50 వేల లీటర్ల నీటిని ఎవరి దాహమో తీర్చటానికి అన్నట్లు ట్యాంకర్ ద్వారా తరలిస్తుంది

# ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయాలి



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సహాయ రిటర్నింగ్ అధికారులతో లోకసభ సాధారణ ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల పనులు నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలన్నారు. మొదటి ర్యా%శీ%డమైజేషన్ తదుపరి ఇవిఎం యంత్రాలు సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూం లకు తరలించినట్లు ఆయన అన్నారు. మే, 3, 4 తేదీల్లో ఇవిఎం ల రెండో ర్యా%శీ%డమైజేషన్, కమీషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందుకై కమీషనింగ్ కొరకు స్ట్రాంగ్ రూం కు దగ్గర్లో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కమీషనింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియపై అభ్యర్థులకు సమాచారం ఇచ్చి, వారి సమక్షంలో చేపట్టాలన్నారు. ఇవిఎం ల రవాణాలో హమాలీలకు అసెంబ్లీ సెగ్మెంట్ తెలిసే విధంగా టీ షర్టులపై స్టిక్కర్లు వేయించాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీని ఈ నెల 25 నుండి చేపట్టాలన్నారు. ఇంటింటికి పంపిణీ చేయాలని, బల్క్ పంపిణీ చేయరాదని ఆయన తెలిపారు. ఓటర్ స్లిప్పుల పంపిణీలో సెక్టార్ అధికారులు పూర్తిగా భాగస్వామ్యం అయి, పంపిణీ పర్యవేక్షణ చేయాలన్నారు. ఓటర్ స్లిప్పులతో పాటు ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్, ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించాలని, సి-విజిల్ డౌన్లోడ్ చేయించాలని ఆయన అన్నారు. పోలింగ్ తేదీ, సమయం తెలియజేస్తూ, పోలింగ్ స్టేషన్ లకు వచ్చేలా ఓటర్లకు ఆహ్వానం పలకాలన్నారు. సెక్టార్ అధికారులకు వాహనాల ఏర్పాటుచేసినట్లు, అట్టి వాహనాలు సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రారంభించి, సెక్టార్ అధికారులకు అప్పగించాలన్నారు. బూత్ లెవల్ అధికారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. రెండు రోజుల్లో జిల్లాకు ఎపిక్ కార్డులు వస్తాయని, మరో రెండు రోజుల్లో ఎపిక్ కార్డుల బట్వాడా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మే, 3 నుండి హెూం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఇందుకై సరిపోను టీముల ఏర్పాటు చేయాలన్నారు. హెూం ఓటింగ్ టీములకు శిక్షణ ఇవ్వాలన్నారు. పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ మే, 3న ప్రారంభం అవుతున్నందున, దీనికి ముందు పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. రోజువారి హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ భద్రపర్చుటకు, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూం ను తెరవడం, మూయడం చేసు సందర్భంలో అభ్యర్థులకు నోటీసులు ఇచ్చి వారి సమక్షంలో తెరవడం, మూయడం చేయాలన్నారు. విఎస్టి టీములని క్రియాశీలం చేయాలన్నారు. అనుభవజ్ఞులైన వీడియోగ్రాఫర్ లను విఎస్టి టీములలో వినియోగించాలన్నారు. మేజర్ సభలు, కార్యక్రమాల్లో సహాయ వ్యయ పరిశీలకులు హాజరయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి, కనీస మౌళిక సనుపాయాలకల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో మంజూరు పనులు ఈ నెల 23 లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మే నెల 1,2, 6,7 తేదీల్లో పోలింగ్ శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. క్రీయాశీలకంగా వుంటూ, షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, డిఆర్డీఓ సన్యాసయ్య, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎవరి దాహం తీర్చటానికి...?




ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని సిద్దారం రోడ్డులో గల ఈ బాటిలింగ్ యూనిట్ కంపెనీ. 400మిల్లీ లీటర్ల నీటిని ప్యూరిఫై చేయాలంటే సుమారు 1000మిల్లీ లీటర్ల నీరు అవసరం ఉంటుంది.ప్యూరిఫై అనగా నీటిలో ఉండే కాల్షియం,మినరల్స్ ను తొలగించటమన్నమాట.ఒక లీటర్ వాటర్ ప్యూరిఫై చేస్తే 600 మిల్లీ లీటర్ల నీరు వృదా జరుగుతుంది.సుమారు 40 నుండి 50 వేల లీటర్ల నీరు వృదా జరుగుతుందంటే ఎన్ని లక్షల లీటర్ల నీరు బాటిలింగ్ జరుగుతుందే ఇట్టే అర్ధం చేసుకోవచ్చు.మరి ఇంతలా నీటిని వాడుకుంటున్న ఆ పేరున్న కంపెనీ సత్తుపల్లికి ఏం చేసిందంటే ఎవరి వద్దా సమాదానం ఉండదు.త్రాగు,సాగు నీటికి బోర్లను వేయాలంటే సవాలక్ష ప్రశ్నలు వేసి, అనుమతులు ఇచ్చే అధికారులు, ఏ ప్రాతిపదికన ఆ కంపెనీకి అనుమతులు ఇచ్చారో తెలపాలని ప్రజలు కోరుతున్నారు.కాళేశ్వరంలో ఉపయోగించే మోటార్లను ఆ కంపెనీలో ఉపయోగించి నీటిని తోడుతున్నారనే అనుమానాలను అటు మేదావులు,ఇటు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని డివైడర్ల మద్యలో ఉన్న మొక్కలు నీళ్ళు లేక అల్లాడుతున్నాయి.గత ప్రభుత్వ హాయంలో ఏర్పాటు చేసిన పల్లె,పట్టణ ప్రకృతి వనాలలోని చెట్లు,అర్బన్ పార్క్ లోని వృక్ష సంపద, జలగం వెంగళరావు పార్క్ లోని అందమైన పూల మొక్కలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో వృక్ష రాశులు ఎండకు ఎండి,మండి అల్లాడుతున్నాయి.అయినా కనికరం లేని ఆ పెద్ద కంపెనీ వేంసూరు రోడ్డులోని ఓ పెద్ద తొట్టెలో నీటిని వదలటానికి గల కారణాలను తెలపాలని వృక్ష ప్రేమికులు కోరుతున్నారు. ఆ నీరు త్రాగటానికి పనికి వస్తాయా ,లేక వృక్షాలను పెంచటానికి ఏమైనా రసాయనాలను ఆ నీటిలో కలుపుతారా అని వందల ప్రశ్నలు సందిస్తున్నారు సమీప గ్రామాల ప్రజలు.ఆ నీటి వినియోగం ద్వారా పెరిగిన మొక్కలు చాలా బలిష్టంగా ఉన్నాయని, ఎదుగుదల కూడా చాలా బాగా ఉందని,కాపు దశ కూడా బాగుందని ప్రజలు చెప్పుకుంటుంటే ఒకింత ఆశ్చర్యం కలుగుతుంది.అన్ని పోషకాలు ఉన్న అంత మంచి నీటిని మున్సిపాలిటీ వారు ఎందుకు వదులుకుంటున్నారో అర్దం కాని ప్రశ్నగా మారిందని కార్మిక సంఘాల నాయకులు విస్తుపోతున్నారు. ఆ నీరు త్రాగటానికి పనికి వస్తాయా...?,రావా..?.ఎందుకు అన్ని వేల లీటర్ల నీటిని బయటకు తరలిస్తున్నారు.బయటకు తరలించే బదులు కంపెనీ ఆద్వర్యంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వాటిలో నీటిని వదిలి భూగర్భ జలాలను పెంచాలి కదా ...?అనే .తదితర ప్రశ్నలకు సమాదానాలు ఆ కంపెనీ అధికారులే తెలపాలి మరీ.అధికారులు ఎందుకు కంపెనీ పర్యవేక్షణకు రావటం లేదని, ఏ ప్రాతిపదికన అనుమతులు ఇచ్చారో తెలపాలని ప్రజలు ,ప్రజా సంఘాలు,వృక్ష ప్రేమికులు కోరుకుంటున్నారు.ఈ కంపెనీ దెబ్బకి సత్తుపల్లి పట్టణం రానున్న రోజులలో మరో బెంగుళూరుగా మారుతుందని, ఇప్పటికైనా అధికారులు మేల్కొని కంపెనీపై ఓ కన్నేసి, నీటి వినియోగం లెక్కలు తేల్చాలని, ఇప్పటికే సింగరేణితో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా ,ఈ కంపెనీ చలువతో గుక్కెడు నీళ్ళు కూడా దక్కే పరిస్థితి లేదని ప్రజలు వాపోతున్నారు.

# నా గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి..





తెలంగాణా ప్రయోజనాలు కాపాడేందుకు పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుకనై ఉండేందుకు మంచి మెజార్టీతో గెలిపించి,పార్లమెంట్ కు పంపించాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఓటర్లను కోరారు.ఇప్పుడు కష్టపడి గెలిపించండి...ఐదేళ్లు మీకు అండగా ఉండి, కార్యకర్తలను కాపాడుకుంటానని చెప్పారు.బూత్ స్థాయిలో రాత్రి%శీ%బవళ్ళు సైనికుల్లా పని చేసే,తనను గెలిపించాలన్నారు.ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ మోసాన్ని వివరించి,చైతన్య పర్చాలన్నారు.10 ఏళ్ళు కేసీఆర్ నిర్దేశకత్వంలో బ్రహ్మాండమైన అభివృద్ధి చేసుకున్నామని , కాని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనం వల్ల రాష్ట్రం సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు.ప్రజల్ని అంటిపెట్టుకొని పని చేయలన్నారు.తెలంగాణకు పూర్వ వైభవం రావాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవాలన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. నామను చారిత్రాత్మకంగా గెలిపించుకోవడం ద్వారా బీఆర్ ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ప్రతి ప్రయోజనాలను ప్రయోజనాలు కాపాడడం ఒక్క బీఆర్ఎస్ వల్లనే సాధ్యమవు తుందన్నారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ..నామ నాగేశ్వరరావును గెలిపించుకోవడంద్వారా పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందన్నారు.సమర్ధవంతంగా పని చేసే నామ నాగేశ్వరరావు గెలిస్తేనే తెలంగాణా హక్కులు కాపాడబడతాయని చెప్పారు.కాంగ్రెస్ ను తరమికొట్టి,తెలంగాణాను రక్షించుకోవాలని అన్నారు.ఇంటింటికి వెళ్లి నామ విజయానికి కృషి చేయాలని పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ అన్నారు.ఈ కార్యక్రమంలో జెట్పీటీసీ జగన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బత్తుల శ్రీనివాసరావు,ఉన్నం వీరేందర్,ఎంపీటీసీ మూడ్ జ్యోతి,నర్సింగ్ శ్రీనివాసరావు,గౌసుద్దీన్,హన్మకొండ రమేష్, డొంకెన రవీందర్,శంకర్ తదితరులు తో పాటు నామ సేవా సమితి నుంచి తాళ్లూరి హరీష్,సరిపూడి గోపి,పాల్వంచ రాజేష్,చీకటి రాంబాబు,వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు

# జిల్లాలో దయాకర్ రెడ్డి పర్యటన







ఖమ్మం
సూర్య బ్యూరో : తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించారు. నగరంలోని మమత ఆస్పత్రి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరా డ్యాన్స్ స్కూల్ ను ప్రారంభించారు. మంచి నృత్య ప్రదర్శనల శిక్షణతో నిర్వాహకులు చక్కటి ఆదరణ పొందాలని దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం 59వ డివిజన్ దానవాయిగూడెంలో మద్దెల నారాయణ కుమారుడు, ఖమ్మం రూరల్ మండలం సాయిప్రభాత్ నగర్ లోని చల్లపల్లి గార్డెన్స్ లో తుమ్మ నాగచంద్రారెడ్డి కుమారుడు, మద్దులపల్లిలో తూమాటి నారాయణ కుమారుడు, ఖమ్మం నగరంలోని వాసవి గార్డెన్స్ లో జబ్బారి రమణారెడ్డి కుమారుని పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కారేపల్లిలో ఇమ్మడి తిరుపతిరావు ఇంట్లో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో, ఖమ్మం నగరంలోని 60వ డివిజన్ రామన్నపేటలో జరిగిన పంచెకట్టు వేడుకకు హాజరె చిన్నారులను ఆశీర్వదించారు.

# అకాల వర్షంతో తడిసి ముద్దయిన మక్కలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం మండల పరిధిలో ఎర్రగడ్డ గోపాలపురం గ్రామాలలో అకాలవర్షం రైతుల్ని మరోసారి ముంచింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట వానకు నేలపాలైంది. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కళ్లముందే తడిసిముద్దవుతుంటే ఏం చేయాలో తెలియక అన్నదాతలు తల్లడిల్లిపోయారు.రైతులు ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పం టలు సాగుచేసి పండించిన ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యంపై కప్పిన టార్పాలిన్ కవర్లు ఎగిరి పోవడం, తర్వాత కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. అకాల వర్షంతో అన్నదాత అతలాకుత లం కాగా, రైతుల కళ్ళల్లో ధైన్యం కనిపిస్తుంది. మండల పరిధిలోని ఎర్రగడ్డ గోపాలపురం గ్రామాల్లో. ఈ క్రమంలో సాయంత్రం వీచిన గాలి దుమారానికి, భారీ వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో రైతులు గత్యంతరం లేక ధాన్యం సంచుల చుట్టూ నీరు జాలు వారకుండా మ ట్టితో కట్టలు కట్టి, నీటిని ఎత్తి పారబోశారు. చేతికి వచ్చిన పంట అంతా నష్టపోయాం. అప్పుల సమస్య ఎక్కువైంది. సమస్యలు పెరిగిపోయాయి. ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలి." – బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

# సుగుణ - శేషగిరిరావు గోశాలకు 100 వరిగడ్డి దిండ్లు వితరణ

## -కుటుంబాల్లో శుభకార్యాలు జరిగినప్పుడు అనాధలకు...

## -పశుశాలకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలి

## -వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక సుగుణ బేకరి యాజమాని మాటూరి శేషగిరిరావు మనవరాలు ఉదయలక్ష్మి జన్మదిన సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం లోని ఖానాపురం గోశాలకు 100 వరిగడ్డి దిండ్లు ను వితరణగా పంపించారు. ఆదివారం ఉదయలక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా ఆడంబరాలు తో వృథా ఖర్చులు చేయకుండా... గోశాలలోని పశు జాతికి గడ్డి ని పంపించిన బాలిక తల్లిదండ్రులు మాటూరి సుబ్రహ్మణ్యం - శ్రీదేవి లు మరియు శేషగిరిరావు, సుగుణ లను వాసవి క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ శ్రేయోభిలాషి రేగూరి హనుమంతరావు మాట్లాడుతూ వాసవి మాత కుటుంబ సభ్యులు గృహాల్లో శుభకార్యాలు జరిగినప్పుడు,బీదవారికి గాని పశు జాతికి సంబంధించిన గోశాలకు గాని ఒక మంచి హృదయంతో సేవలు అందించే వారిగా ఉండాలని కోరారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ తరుపున ఆ కుటుంబాన్ని అభినందించారు. ఆయుష్ ఆరోగ్యంతో ఆ కుటుంబానికి దేవుని మహా కృప అనునిత్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు రేగూరి హనుమంతరావు,దోసపాటి శేఖర్,తెల్లాకుల జయశ్రీ. దోసపాటి రామయ్య, దోసపాటి కల్పన,ఓరుగంటి సౌజన్య,రాయపూడి ఉష, వంగవీటి సావిత్రి, తెల్లాకులు ఆశోక్,కొత్తా కరుణ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

## -చికిత్స పొందుతూ మృతి.

**సూర్య మేజర్ న్యూస్**



పెనుబల్లి మండలంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం మేడిశెట్టి వారి పాలెం గ్రామానికి చెందిన పాశం వెంకటేశ్వరావు పెనుబల్లి మండలం అగ్రహారం గ్రామంలో బంధువుల ఇంట పెళ్ళికి హాజరై తిరుగు ప్రయాణంలో మోటార్ బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో తలకి బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రుడి బందువులు స్థానికుల సహాయంతో పెనుబల్లి ప్రభుత్వఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వివిఎం బంజర్ ఎస్ఐ కె. వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# విహే ఆధ్వర్యంలో విద్యార్థులకు సమ్మర్ క్యాంపు మరియు ఎంఎస్ ఆఫీస్ శిక్షణ తరగతులు

**ఖమ్మం :సూర్య న్యూస్**







వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు యోగ , హ్యాండ్ రైటింగ్ , డ్రాయింగ్ , వ్యక్తిత్వ వికాసం అంశాలతో బాలవికాస్ - సమ్మర్ క్యాంపు ,10%ష్ర% , ఇంటర్ , డిగ్రీ విద్యార్థులకు ఎంఎస్ ఆఫీస్ కోర్స్ గురువారం 25 ఏప్రిల్ 2024 నుండి ప్రారంభించబడతాయని విద్యార్థులు , యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సంస్థ బాధ్యులు చంద్ర శేఖర్ , బోనాల రామకృష్ణ లు తెలిపారు . ఆసక్తి కలిగిన వారు ఈ క్రింది నెంబర్ల ను 8466056999 , 7891345999 సంప్రదించి నమోదు చేసుకోగలరని కోరారు . ఈ కార్యక్రమంలో విహే బాధ్యులుకేశవ్ పటేల్ , జయంత్ , మాధవి , రామిరెడ్డి పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయం కోసం ఇంటింటి ప్రచారం





**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఏప్రిల్ 21 ఖమ్మం నగరం ఖమ్మం పార్లమెంటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం 52వ డివిజన్ లో ఖమ్మం టూ టౌన్ బిజెపి ఉపాధ్యక్షులు కొప్పుల లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో డివిజన్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ కొప్పుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దాసరి మధుసూదన్, 140 బూతు అధ్యక్షులు ఆలేటి రవితేజ, మహిళా కార్య కర్తలు సిరికొండ కవిత, వనజ, యాకమ్మ తదితరులు పాల్గొని బిజెపి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# వినోద్ విజయాన్ని ఎవరూ ఆపలేరు

## -బీ జే పీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాడుగుల





**కల్లూరు సూర్య న్యూస్ ఏప్రిల్ (21) :**

భారతీయ జనతా పార్టీ మండల పరిధి చిన్న కోరుకొండి గ్రామం లో ఆదివారం ఖమ్మం ఎంపీ అభ్యర్థి అయిన తాండ్ర వినోద రావు విజయాన్ని ఆకాంక్షిస్తూ 60, 61, 62, 63. బూతులలో జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి అమనమంచి కృష్ణమోహన్ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాడుగుల చిన్ని కృష్ణ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సుపరిపాలన గురించి వారు గ్రామ ప్రజలకు క్షుణ్ణంగా వివరిస్తూ, ఈసారి బీ జే పీ పార్టీకి 400 సీట్లు దాటాలని, అందులో మన ఖమ్మం కూడా ఉండాలని, ఖమ్మం ఎంపీ అభ్యర్థి అయిన తాండ్ర వినోదరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ , బూతులలో విస్తృత ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్యేసించి మాడుగులు చిన్ని కృష్ణ మాట్లాడుతూ, తాండ్ర వినోద రావు విజయాన్ని ఎవరు ఆపలేరని ,లక్ష మెజార్టీతో తాండ్ర వినోద రావు విజయం ఖాయమని గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మోడీ ఉండాలని, ప్రజలు ఎప్పుడో నిర్ణయించుకున్నారని 50 సీట్లు కూడా దాటని కాంగ్రెస్ కి ఓటు వేస్తే ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి ఇటువంటి ఉపయోగం ఉండదని కమలం పువ్వు పై ఓటు వేసి మోడీని గెలిపించుకోవడానికి సిద్ధమయ్యారని అన్నారు ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు వడ్లమూడి శ్రీనివాసరావు మాడుగుల పుల్లారావు మాడుగుల యాలాద్రి , వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తాండ్ర వినోద్ రావు పర్యటనను విజయవంతం చేయండి



**కొణిజర్ల,సూర్య మేజర్ న్యూస్..**

బిజెపి పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పర్యటన మండలంలో నేడు 3 గంటలకు రోడ్ షో ను నిర్వహిస్తున్నట్లు పర్యటనను విజయవంతం చేయాలని వైరా నియోజకవర్గ నాయకులు ప్రభారీ రంగరాజు, రుక్మా రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన బూత్ అధ్యక్షులను సమావేశంలో పాల్గొని వారిని ఉద్దేశించి మాట్లాడుతూ..బిజెపి అభ్యర్థిని ప్రధానిమంత్రి నరేంద్రమోదీ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆశీస్సులతో సులతో పోటీచేస్తున్న వినోద్ రావు గెలుపుకోసం బిజెపి కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని,ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఇచ్చిన నిధుల పై ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. తాండ్ర వినోద్ రావు ఎన్నో ఎడ్లుగా ప్రజాసేవలో స్వచ్ఛంద గా పనిచేశారని ఆయన గెలుపును ఎవ్వరు ఆపలేరని బారి ఎత్తున కార్యకర్తలు తరలి రోడ్ షో ని విజయవంతం చేయాలని కోరారు. నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి బండారు నరేష్, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు తుప్పతి మల్లిఖర్జున్, సుధాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పేరుతో దగా! మోసం!పట్టించుకోని వ్యవసాయ మార్కెట్ కమిటీ.?!.

**-ప్రభుత్వానికి లక్షల్లో నష్టం.**
**అమ్యమ్యాలతో కళ్ళు మూసుకున్న అధికారులు.**
**- బిల్లులు , కాటా స్లిప్పులు, లోడు సంబంధించి పేపర్స్ లేకుండా రాష్ట్రం దాటుతున్న మొక్కజొన్న రవాణా!**
**లారీలలో ఓవర్ లోడింగ్, పట్టించుకునే వ్యవసాయ శాఖ మార్కెట్ అధికారులు లేరి?**
**- వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్ లలో ఉద్యోగులు ఎక్కడ..?**
**- మద్దతు ధర ప్రకటించి మోసపోకుండా చూడాలంటున్న రైతులు**



**టేకులపల్లి సూర్య ( మేజర్ న్యూస్):** మండలంలోని ప్రాంతాల నుంచి మొక్కజొన్న రవాణా చేస్తున్న లారీలకు సంబంధించిన లోడింగ్ బిల్లులు లేకుండా , ఇష్టారాజ్యముగా సంబంధిత ట్రేడర్స్లు, గుత్తేదారులు లోడ్ అయిన లారీలను రాష్ట్రం దాటిస్తున్నా సంబంధిత వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ పట్టించుకునే పరిస్థితి లేదు. అమ్యామ్యాలతో సరిపుచ్చుకుంటూ చెక్ పోస్టులో లారీలను తనిఖీ చేయకపోవడం వలన , మొక్కజొన్న ఓవర్ లోడింగ్ తో ఉన్న లారీలను రాష్ట్రాలు దాటిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. సంబంధిత లారీల వ్యక్తుల వద్ద జీఎస్టీ బిల్లు ఉండదు. సంబంధిత ఆన్లైన్ బిల్లులు ఉండవు. 12 టైర్ల లో 25 టన్నులులోడింగ్ చేసి పంపించాలి. కానీ28టన్నుల నుంచి 30టన్ను లోడింగ్ చేసి పంపిస్తున్నారు. 14 టైర్ లారీలలో 30టన్నులలోడింగ్ చేసి పంపించాలి. కానీ35 టన్నుల నుంచి 40 టన్నుల పైగా లారీలల్లో లోడింగ్ చేసి పంపిస్తున్నప్పటికీ, పట్టించుకునే సంబంధిత అధికారులేరు. ఎవరో ఒక రైతు పేరు పెట్టి ధాన్యం కొని ఆ పేపర్ ని తీసుకొని రైతు ధాన్యం వేసుకొబోతున్నామని, తొమ్మిది లక్షలు 10 లక్షల మధ్యలో విలువ ఉన్న ధాన్యాన్ని, కేవలం5,50,000, ఆరు లక్షల వ్యాల్యూ వేసి ఆ పేపర్లో పంపిస్తున్న వైనం అర్థం అవుతున్నప్పటికీ దీని గురించి మాట్లాడే అధికారి లేకపోవడం వల్ల దళారుల ఇష్టారాజ్యానికి అవధులు లేకుండా పోతుంది. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ కమిటీ వీటి మీద చర్యలు తీసుకోవాలంటున్న రైతులు. ఒకవైపు రైతులను మోసం చేస్తూ మరొకవైపు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ వారిని మోసం చేస్తున్న దళారులు అతి తక్కువ రేటుకు ధాన్యం కొని, రాష్ట్రం దాటించి ఒక్కొక్క క్వింటాకు 7 నుంచి8 వందలు అధిక రేటుకు అమ్ముకుంటూ, అధిక లాభాలు అర్జిస్తున్న దాలారులు కుబేరులు అవుతున్నారు. ధాన్యం అమ్మిన రైతులు బీదరికం అనుభవిస్తున్నారు. రైతే రాజు అన్న ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి దళారుల జోక్యం లేకుండా ప్రభుత్వమే ధాన్యాన్ని నేరుగా కొని రైతులను సంపన్నులను చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతైనా ఉంది. ఇప్పటికైనా వ్యవసాయ మార్కెట్ కమిటీపై దృష్టి పెట్టి రైతులను మోసం చేయకుండా దగా చేయకుండా దళారుల పనే పట్టే విధంగా రైతన్నలను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని రైతన్నలు కోరుతున్నారు.

# మోడీ ప్రభుత్వం కార్మిక, రైతు,విధానాలకు వ్యతిరేకంగా 138 వ మేడే జరపాలి

**ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్).**

రానున్న మే నెలలో జరిగే మేడే 138 వ వార్షికోత్సవాన్ని మోడీ ప్రభుత్వ కార్మిక రైతు విధానాలకు వ్యతిరేకంగా జర పాలని ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రామయ్య పార్టీలకు ప్రజా సంఘాలకు విజ్ఞప్తి చేశారు.




ఇల్లందు భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం స్థానిక చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో ఆర్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఐఎఫ్ టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి గండమల్ల రామయ్య పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గము పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాల్లో, 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ మార్చివేసి మిగతా 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బుద్ధి చెప్పాలని రామయ్య అన్నారు. ఈనాలుగు లేబర్ కోడ్స్లో కార్మిక సమ్మె పై అనేక ఆంక్షలు 8 గంటలకన్నా అధిక గంటలు పని చేయించుకోవచ్చనే నిబంధన, ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వంటి కార్మిక వ్యతిరేక విధానాలను ఈ నాలుగు లేబర్ కోడ్స్లో పొందుపరిచారని తెలిపారు. 8 గంటల పని స్థానంలో 12 గంటలు పని చేయొచ్చనే నిబంధన తీసుకొచ్చిన తర్వాత అడ్డు అదుపు లేకుండా కార్మిక వర్గాన్ని దోచుకోవడానికి అవకాశం కల్పించారని 8 గంటల పని దినము నిబంధన ఉన్ననాడు కూడా యాజమాన్యం అధిక గంటలు పని చేయించిన చరిత్ర ఉందని, సెలవులకు కూడా నోచుకోని దయనీయ స్థితి కార్మిక వర్గానికి ఏర్పడబోతుందన్నారు. ఒకపక్క రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చి భూమి నుండి రైతుని వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నాడని, భవిష్యత్తులో రైతుని మ్యూజియంలో చూసే పరిస్థితి రాబోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. మేడే కార్మిక వర్గానికి చరిత్ర కలిగిన నెల అని ఆనెలలోనే పార్లమెంట్ ఎన్నికలు నేపథ్యంలో కార్మిక వర్గానికి వ్యతిరేకంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన పెంచిన పనిగంటలు చట్ట సవరణలు దృష్టిలో పెట్టుకొని మేలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, గోపాలరావు,మల్లెల వెంకటేశ్వర్లు,పాయం వెంకన్న, సుందర్,శ్రీరాముల,శేషయ్య, వేముల గురునాథం, మల్సూరు శాంతయ్య పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంటను కోల్పోయిన రైతులను ఓదార్చిన ప్రజా పందా నేతలు.

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** గుండాల మండలం గుండాల గ్రామపంచాయతీ పరిధిలోని పోతిరెడ్డిగూడెం గ్రామంలో గిరిజన పేద రైతులకు సంబంధించిన 30 ఎకరాల మొక్కజొన్న పంట శు క్రవారం అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. పంటను కోల్పోయిన రైతులను ఆదివారం సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపంథా)నేతలు రాయల చంద్రశేఖర్, పాయం చిన్న చంద్రన్న, కచ్చెల రంగారెడ్డి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కలిసి ఓదార్చారు. ప్రకృతి వైపరీత్యాలతో సరిగా పంటలు దిగుబడి రాక ,గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టాల పాలవుతుంటే పండిన పంట అగ్ని ప్రమాదానికి గురి కావడం దురదృష్టకరం అన్నారు. పాలకులు రైతుల పంటకు ఇన్సూరెన్స్



అవకాశం కల్పించి రైతులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని వారు హామీ ఇచ్చారు. కాలిపోయిన పంట చేన్లను వ్యవసాయ శాఖ రెవిన్యూ, శాఖ సర్వేలు చేసి రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా చేయాలని వారు కోరారు. మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 80, 000 రూపాయలు నష్టపరిహారం చెల్లించి రైతులని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నాయకులు మాచర్ల సత్యం,ఈసం శంకర్, కొమరం శాంతయ్య, వాంకుడోత్ అజయ్, పూనెం లక్ష్మన్న, మోకాళ్ళ ఆజాద్, కోడూరి జగన్, వూకే శ్రావణ్,ఈసం లక్ష్మీనారాయణ, వాగబోయిన మోహన్ రావు,వూకే పగడయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ఎంఎస్-ఎన్ ఈ మెడికల్ కార్డు రెన్యువల్ చేసుకొండి

**-జి.యం జాన్ ఆనంద్**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-సింగరేణి సంస్థలో పనిచేసి రిటైర్ అయ్యి సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ మెడికల్ కార్డు కలిగి ఉన్న మాజీ ఉద్యోగులు వారి భార్యలు సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డును రెన్యువల్ చేసుకోవాలని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తెలిపారు. రెన్యువల్ కొరకు ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో లైవ్ సర్టిఫికేట్ సమర్పించడం జరుగుతుంది, కానీ దాదాపు 282 మంది మాజీ ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల భార్యలు గత నవంబర్ నెల నుండి ఇప్పటివరకు వారి మెడికల్ కార్డు రెన్యువల్ కొరకు లైవ్ సర్టిఫికెట్ సమర్పించలేదనీ అన్నారు. కార్డు రెన్యువల్ చేసుకోకపోవడం వల్ల వారి మెడికల్ కార్డు సేవలు నిలిపివేయబడ్డాయనీ అన్నారు. మెడికల్ కార్డు రెన్యువల్ కొరకు లైవ్ సర్టిఫికెట్ సమర్పించని మాజీ ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల భార్యలు ఆన్లైన్ ద్వారా లైవ్ సర్టిఫికెట్ సమర్పించి వారి మెడికల్ కార్డును రెన్యువల్ చేసుకుని అత్యవసర వైద్య సేవలు పొందవలసిందిగా జాన్ ఆనంద్ తెలిపారు.

# 50 తునికాకుల కట్టకు మూడు రూపాయల మూడు పైసలు రేటు ఖరారు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్). ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి గిరిజనులు రెండవ పంటగా భావించే తునికాకు సేకరణ విషయంలో అఖిలపక్ష పార్టీ ల తునికాకు గుత్తేదారుల మధ్య ఆదివారం మండల పరిధిలోని వెన్నెలబైలు గ్రామంలో చర్చలు జరిగాయి. 50 తునికాకుల కట్టకు మూడు రూపాయల మూడు పైసలుగా రేటు నిర్ణయించారు. కళ్ళేదారుల కమిషన్ హ్యాండ్లింగ్ చార్జీలు గత సంవత్సరం కంటే 10 శాతం పెంచడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ రేటు గుండాల, సాయినపల్లి, కాచనాపల్లి, చెట్టుపల్లి, గంగారం, నీలాద్రిపేట, సుదిమల్ల, కంబాలపల్లి, ధనియాలపాడు, కొమరారం, యానంబైల్, పాల్వంచ వైల్డ్ లైఫ్ యూనిట్లలో వర్తిస్తుందని నిర్ణయించారు. ఈ చర్చల్లో తునికాకు గుత్తేదారులు సర్వోత్తమ రెడ్డి, ముంతజిమ్ లు సయ్యద్ అజ్జు, హఫీజ్, కుద్దూస్, సర్వోత్తమ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, రేసు ఎల్లయ్య, వాగబోయిన రమేష్, షాహిద్, న్యూ డెమోక్రసీ నాయకులు ఆవునూరి మధు, ముక్తి సత్యం, కోరం సీతారాములు, తుడుం దెబ్బ నాయకులు గుంపిడి వెంకటేశ్వర్లు, రమణాల లక్ష్మయ్య, వట్టం కన్నయ్య, వట్టం బుచ్చయ్య, ప్రజాపంథా (మాస్ లైన్) నాయకులు రాయల చంద్రశేఖర్, గుమ్మడి నరసయ్య, ఈసం శంకర్, చంద్రన్న వర్గం నాయకులు సాగర్, ఎదల్లపల్లి సత్యం, సిపిఎం నాయకులు రేపాకుల శ్రీనివాస్, ప్రతిఘటన పార్టీ నాయకులు సైదులు, ఎమ్మార్పీఎస్ నాయకులు బొమ్మెర సత్యం, నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంలకు ఈవీఎం యంత్రాల తరలింపు

## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, (సూర్య బ్యూరో): అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఇవిఎం ల మొదటి ర్యా%శీ%డమైజేషన్ పిదప నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోదాం ఈవీఎంలు సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటుచేసిన ఇవిఎం స్ట్రాంగ్ రూంలకు తరలింపు ప్రక్రియను ఆదివారం చేపట్టినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం తెరచి, ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ ల సహాయ రిటర్నింగ్ అధికారులకు, వారి వారి అసెంబ్లీ సెగ్మెంట్లకు కేటాయించిన ఇవిఎంలను స్ట్రాంగ్ రూంలకు టీఎస్ ఆర్టీసీ కార్గో సర్వీసుల్లో పటిష్ట భద్రతతో తరలించినట్లు ఆయన అన్నారు. ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య



ఇంజనీరింగ్ కళాశాలలో, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి వైరాలోని బాలికల సోషల్ వెల్ ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో, మధిర సెగ్మెంట్ కు సంబంధించి మధిరలోని పాలిటెక్నిక్ కళాశాలలో, సత్తుపల్లి సెగ్మెంట్ కు సంబంధించి, సత్తుపల్లి లోని జ్యోతి నిలయం హైస్కూల్ లో స్ట్రాంగ్ రూంలు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్న 5 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి ఇవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన విధంగా ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ కు 440 బ్యాలెట్ యూనిట్లు, 440 కంట్రోల్ యూనిట్లు, 497 వివిప్యాట్లు, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ కు 359 బ్యాలెట్ యూనిట్లు, 359 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్లు, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కు 312 బ్యాలెట్ యూనిట్లు, 312 కంట్రోల్ యూనిట్లు, 352 వివిప్యాట్లు, మధిర అసెంబ్లీ సెగ్మెంట్ కు 332 బ్యాలెట్ యూనిట్లు, 332 కంట్రోల్ యూనిట్లు, 375 వివిప్యాట్లు, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు 364 బ్యాలెట్ యూనిట్లు, 364 కంట్రోల్ యూనిట్లు, 411 వివిప్యాట్లు తరలించి, భద్ర పర్చడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, డిఆర్వో ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, తహశీల్దార్లు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బీజేపీ పార్టీ ప్రతినిధి వి. రాజేష్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి జి. పున్నయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. సత్యంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు కృష్ణ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ని గెలిపించండి"



**పాల్వంచ సూర్య (మేజర్ న్యూస్)**

పాల్వంచ మండలం లోని లక్ష్మీదేవి పల్లి,బసవతారక కాలనీ,సోములగూడెం,కేశవపురం,21,22,23,24 పోలింగ్ బూత్ ల్లో ఆదివారం ఉదయం మండల నాయకుడు నాలుగు పోలింగ్ బూత్ ల ఇంచార్జ్ ధారావత్ నరేష్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటి కి కరపత్రాల తో విస్తృత ప్రచారం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతు మూడోవ సారి మోడీ ప్రధాని కావాలంటే మన ఖమ్మం పార్లమెంట్ లో వినోద్ రావు గెలవాలని అన్నారు. దేశం లోని గ్రామాలు నరేంద్ర మోదీ హయం లోనె పెద్ద ఎత్తున అభివృద్ధి చెందాయని అన్నారు. పాల్వంచ వాసి ఉన్నత విద్యావంతుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త సంఘ సేవకుడు అయిన తాండ్ర వినోద్ రావు ని ఈ ఎన్నికల్లో గెలిపించుకొని ఒక్క సారి బీజేపీ కి అవకాశం ఇవ్వాలని అన్నారు ఈ రాష్ట్రము లో కాంగ్రెస్ టీడీపీ బీ ఆర్ ఎస్ పార్టీ లను చూసిన ప్రజలు ఈ సారి బీజేపీ పార్టీ కి పట్టం కట్టాడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ ప్రాంతం కి మోదీ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సహాయం చేసినారని అన్నారు. నిజాయితీ పాలన ప్రజా పాలన రావాలంటే బీజేపీ మరొక మారు గెలవాలి మోదీ ప్రధాన మంత్రి కావాలి అని దేశ ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలు కూడ చూస్తున్నారని అన్నారు. మోదీ హాయం లోనే మునుపెన్నడు లేని విధంగా దేశం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందిందని అన్నారు. విశ్వ గురువుగా పేరు పొందిన మన మోదీ మరొకసారి ప్రధాని అయితే మన దేశాన్ని ప్రపంచం లోనే అగ్రగామిగా నిలుపుతారని అన్నారు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి అయిన తాండ్ర వినోద్ ని కచ్చితంగా గెలిపించాలని కోరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లపు మురళి, శ్రీను, కిట్టు, ప్రదీప్, రమ, త్రివేణి,అనురాధ,ఆంజనేయులు,శ్రీనివాస్ రావు,శివ సుదీర్ పాల్గొన్నారు.

# అజాగ్రత్తతో అకాల మృతి చెందిన అక్మల్ సుఫియాన్

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్).**



ఇల్లందుకు చెందిన 24 ఏండ్ల వయసున్న అక్మల్ సుఫియాన్ హైదరాబాదులో కిరాయికి వుంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తు అజాగ్రత్త వల్ల ఆదివారం ఉదయం ఇంటి ముందున్న సంపు మూత తెరిచి ఉన్న దృశ్యాన్ని చూడకపోవడంతో కాలు స్లిప్పైఐ 18 ఫీట్ల లోతున్న సంపులో పడి పోయి మృత్యువాత గురయ్యాడు. బంధువులు చెప్పిన వివరాల ప్రకారం ఇల్లందు ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్న ఖలీల్ కు ఇద్దరు కుమారులలో చిన్నవాడైన అక్మల్ సుఫియాన్ కిరాయి ఉంటూ హైదరాబాదులో ప్రవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం ఉదయం పని నిమిత్తం ఇంటి నుండి బయటికి వెళ్లాడు. ఈ క్రమంలో ఇంటి ఓనర్ కిరాయి ఇంటి ముందు ఉన్న సంపు మూత తీసి నీళ్లను ఎక్కిస్తున్నాడు. బయట నుండి వచ్చిన అకమల్ సుఫియాన్ మూతను తెరిచి ఉన్న సంపును చూడకుండా బయట గేట్ తీసి ఇంటి ముందున్న ఇంటి తాళం తీస్తుండగానే స్లిప్పైఐ ప్రమాదవశాత్తు సంపులో పడిపోయాడు. ఇంటి యజమాని తదితరులు ఈ విషయం గమనించి సంపునుండి అక్మలను తీసే క్రమంలో మృత్యువాత గురయ్యాడని బంధువులు తెలిపారు. ఇంటి ఓనర్ సంపు మూతను పెడితే ప్రమాదం తప్పేదేమో, తెరిచి ఉన్న సంపూను ఆకమలు చూస్తే మృత్యువాత కు గురయ్యేవాడు కాదని పలువురు పేర్కొంటూ చెప్పలేని అలివిగా తమ బాధను వ్యక్తం చేస్తున్నారు.

# జై భారత్ నేషనల్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా బట్టు శ్రీనివాస్ పోటీ



పాల్వంచ సూర్య (మేజర్ న్యూస్): పాల్వంచ పట్టణ పరిధిలోని కరకు వాగు ప్రాంతానికి చెందిన బట్టు శ్రీనివాస్ మే నెల 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల్లో ప్రముఖ రిటైర్డ్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ (ఐపిఎస్) నేతృత్వంలోని జై భారత్ పార్టీ తరపున ఖమ్మం నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో భట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ తాను ఇప్పటివరకు నౌకాయ నౌకాయాన రంగంలో ఇంజనీరుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. నేడు లోక్ సభ కు జరగబోయే ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయాలని జె.డి. లక్ష్మీనారాయణ కోరిక మేరకు తాను ఈ పోటీలో ఉన్నానని, త్వరలోనే నామినేషన్ను వేస్తానని అన్నారు. తాను కష్టపడి పనిచేసే మనస్తత్వం కలిగినవాడినని, నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు తాను సేవ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. జై భారత్ పార్టీ ఎన్నికల గుర్తు టార్చిలైట్ పై ఓటర్లు తమ పవిత్రమైన ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ బట్టు, రాజా ,సిద్దు ,చంద్రు, రవి, శ్యామ్, కృష్ణ వంశీ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# తాను చనిపోతూ నలుగురికి ప్రాణదానం చేసిన మర్రి కుక్కల ఎలేంద్ర

**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)**



మణుగూరు మండలం పీ కే 1,వన్ సెంటర్ కు చెందిన మర్రి కుక్కల ఎలేంద్ర కి బ్రెయిన్ డెడ్ అవటంతో డాక్టర్లు ఆమె ఇక బతకదు అని చెప్పారు. ఆమె చనిపోయినా కానీ నలుగురికి పునర్జన్మ నివ్వాలని ఆమె భర్త మర్రి కుక్కల రాములు , వారి అల్లుడు పోన్న కనకయ్య , వారి కుటుంబ సభ్యులు ఆమె చనిపోయిన కానీ నలుగురికి పునర్జన్మ నివ్వాలని ఒక మంచి ఆలోచన చేసి ఆమె గుండె , కిడ్నీలు,లివర్ ,కళ్ళు ,అవయవ దానం చేశారు. తాను చనిపోతూ నలుగురికి ప్రాణదానం చేసిన ఎలేంద్ర కి మణుగూరు ప్రజలు ఘనంగా నివాళులర్పించారు.

# మోడీ ప్రభుత్వం కార్మిక, రైతు,విధానాలకు వ్యతిరేకంగా 138 వ మేడే జరపాలి

## ఐ. ఎఫ్ టి. యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రామయ్య.

**ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్).**

రానున్న మే నెలలో జరిగే మేడే 138 వ వార్షికోత్సవాన్ని మోడీ ప్రభుత్వ కార్మిక రైతు విధానాలకు వ్యతిరేకంగా జర పాలని ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రామయ్య పార్టీలకు ప్రజా సంఘాలకు విజ్ఞప్తి చేశారు.ఇల్లందు భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం స్థానిక చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో ఆర్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఐఎఫ్ టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి గండమల్ల రామయ్య పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గము పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాల్లో, 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ మార్చివేసి మిగతా 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేసిన




నరేంద్ర మోడీ ప్రభుత్వానికి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బుద్ధి చెప్పాలని రామయ్య అన్నారు.ఈనాలుగు లేబర్ కోడ్స్ కార్మిక సమ్మె పై అనేక ఆంక్షలు 8 గంటలకన్నా అధిక గంటలు పని చేయించుకోవచ్చనే నిబంధన, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వంటి కార్మిక వ్యతిరేక విధానాలను ఈ నాలుగు లేబర్ కోడ్స్ పొందుపరిచారని తెలిపారు.8 గంటల పని స్థానంలో 12 గంటలు పని చేయొచ్చనే నిబంధన తీసుకొచ్చిన తర్వాత అడ్డు అదుపు లేకుండా కార్మిక వర్గాన్ని దోచుకోవడానికి అవకాశం కల్పించారని 8 గంటల పని దినము నిబంధన ఉన్ననాడు కూడా యాజమాన్యం అధిక గంటలు పని చేయించిన చరిత్ర ఉందని, సెలవులకు కూడా నోచుకోని దయనీయ స్థితి కార్మిక వర్గానికి ఏర్పడబోతుందన్నారు. ఒకపక్క రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చి భూమి నుండి రైతుని వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నాడని, భవిష్యత్తులో రైతుని మ్యూజియంలో చూసే పరిస్థితి రాబోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. మేడే కార్మిక వర్గానికి చరిత్ర కలిగిన నెల అని ఆనెలలోనే పార్లమెంట్ ఎన్నికలు నేపథ్యంలో కార్మిక వర్గానికి వ్యతిరేకంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన పెంచిన పనిగంటలు చట్ట సవరణలు దృష్టిలో పెట్టుకొని మేలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, గోపాలరావు,మల్లెల వెంకటేశ్వర్లు,పాయం వెంకన్న, సుందర్,శ్రీరాముల,శేషయ్య, వేముల గురునాథం, మల్సూరు శాంతయ్య పాల్గొన్నారు.

# మహబూబాబాద్ ఎంపీ స్థానాన్ని ఆదివాసీలం కైవసం చేసుకుందాం



**ఎంపీ అభ్యర్థి డాక్టర్ మైపతి అరుణ్ కుమార్**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్) ఆదివాసీలందరూ ఐక్యంగా ఓటు వేసి మహబూబాబాద్ పార్లమెంటు స్థానంలో ఎంపీ అభ్యర్థిగా నిలబడిన తనను గెలిపించాలని డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారం భాగంగా లో గుండాల మండలం లో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు అధ్యక్షతన విస్తృత ప్రచారం కొనసాగించారు. వేపలగడ్డ,గుండాల , నర్సాపురం, చీమల గూడెం గ్రామాలలో తిరుగుతూ ప్రధాన పార్టీలు లంబడాలకు టికెట్ ఇచ్చి ఆదివాసీలకు అన్యాయం చేశాయని అధిక జనాభా ఓట్లు ఉన్న కూడా పార్టీలు ఆదివాసీలకు ఇవ్వకుండా లంబాడాలకు ఇచ్చి ఆదివాసీలను విస్మరిస్తున్నాయని,ఆదివాసీ హక్కుల చట్టాలు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ సారి ఆదివాసీలు అందరూ తన సింహం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఆదివాసీలకు అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు.ఓటు అనే ఆయుధంతో లంబాడీలకు టికెట్ ఇచ్చి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ఆదివాసీలకు వివిధ పార్టీలు టికెట్ ఇవ్వలేదని , మహబూబాద్ ఎంపీ ప్రాంతం లో ఆదివాసీలకు గత 15 సంవత్సరాల కాలం నుండి అన్యాయం చేస్తూఉన్నాయని, లంబాడీల వలన ఆదివాసీల విద్య , ఉపాధి అవకాశాలను అందకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను గెలిస్తే ఈ ప్రాంత అభివృద్ధి కి సహకరించి పోడు భూములకు పట్టాలెప్పిస్తానని ఆదివాసీ యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తానని ఆదివాసీలు ఒక్క సారి ఆలోచించి ఓటు ఆదివాసీ అభ్యర్థి ఐన తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సనప సుగునరావు, ఊకే రామకృష్ణ ,బొర్రా వేంకటేశ్వర్లు, మోకాళ్ల వీరస్వామి, సనప సీతారాములు,కొడెం భారత్, పూనమ్ రమనబాబు, సత్యం, కుంజ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మండలంలో అకాల వర్షం..

**- ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందిన మండల వాసులు**

**- అకాల వర్షంతో తడిసిన ధాన్యం**



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)** ఎండ తీవ్రతతో అల్లాడిపోతున్న మండల ప్రజలకు అకాల వర్షం ఉపశమనం కలిగించింది. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా ఉన్నట్లుండి మేఘాలు కమ్ముకొని చంద్రుగొండ, మద్దుకూరు, బెండలపాడు, అయ్యన్నపాలెం, సీతాయిగూడెం, గ్రామాల్లో అకాల వర్షం కురిసింది. దీంతో గ్రామస్తులు అప్పటివరకు ఎండ తీవ్రతకు అల్లాడిపోయిన ప్రజలు ఒక్కసారిగా ఉపశమనం పొందారు. అలాగే వరి కోతకు వచ్చిన వరి నేలకొరిగింది. కల్లాల్లో కోసి ఉంచిన వరి ద్యానం తడిసి ముద్దయింది. అలాగే మామిడి, పామాయిల్, రైతులకు అకాల వర్షం ఊపిరి పోసింది. ఏది ఏమైనా ఎండ తీవ్రతతో అల్లాడుతున్న మండల ప్రజలకు అకాల వర్షం చల్లటి గాలులతో ఉపశమనం పొందారు.



## అనాధా, వృద్ధ, మానసిక దివ్యాంగుల ఆశ్రమంకు ఏసీ,ఫ్రిడ్జ్ వితరణ



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) భద్రాచలంలోని మానవ సేవ అనాధా, వృద్ధ, మానసిక దివ్యాంగుల ఆశ్రమంకు వితరణ కార్యక్రమంను రూ. 1 లక్ష 25 వేల విలువగల ఏసీ, ఫ్రిడ్జ, వాషింగ్ మిషన్, ఇతర ముఖ్యమైన నిత్యవసర వస్తువులను వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ%శ్రీ% వితరణను పివికే.5ఇంక్లైన్ లో పనిచేయుచున్న ఉద్యోగుల , అధికారుల అందరి నెలసరి జీతం నుండి ప్రతి నెలకు రూ 50 ల చొప్పున సోషల్ వెల్ఫేర్ ఫండ్ కొరకు రికవరీ గత కొంతకాలంగా చేస్తున్నారు. ఆ వితరణతో లక్ష 25 వేల రూపాయల విలువ గల నిత్యవసర వస్తువులను భద్రాచలంలోని మానవ సేవ అనాధా, వృద్ధ మరియు మానసిక దివ్యాంగుల ఆశ్రమం ఆర్గనైజర్ సరోజా కి ఆదివారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ఎం.షాలేం రాజు హాజరై ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ ఈ కార్యక్రమమునకు రావడం ఎంతో ఆనందంగా ఉందని ఇటువంటి కార్యక్రమంలో ఉద్యోగుల వితరణతో చేయడం హర్షించదగిన విషయము అని పివికే.5ఇంక్లైన్ గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ కు , పివికే.5ఇంక్లైన్ ఉద్యోగులకు, సహకరించిన కార్మిక నేతలను అభినందించారు. ఇటువంటి కార్యక్రమములను సింగరేణి సంస్థ ప్రోత్సాహం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు పాటు పివికే.5ఇంక్లైన్ ఏజెంట్ బి.రవీందర్, గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, సంక్షేమ అధికారి వి.అజయ్ మరియు యూనియన్ ప్రతినిధులు సాయి పవన్ ఏ.ఐ.టీ.యూ.సీ, వై.శంకర్, బోరింగ్ శంకర్ ఐ.ఎన్.టి.యు.సి, విజయగిరి శ్రీనివాస్ సి.ఐ.టి.యు, ఆసిఫ్ హెచ్.ఎం.ఎస్, భూక్య రమేష్, సారయ్య, కే.రమేష్, సాంబమూర్తి, కుమార కృష్ణ సాయి పవన్ దేవ్ సింగ్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) మండల పరిధిలోని గరిఒడ్డు గ్రామం లో పొడియం రాంబాబు - కామమ్మ దంపతుల కుమార్తె శ్రావణి - సాయి కిరణ్ ల వివాహ వేడుకలో పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రములు అందించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకలో పాల్గొన్న జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి



అశ్వాపురం, సూర్య మేజర్ న్యూస్ మండలం నెల్లిపాక గ్రామంలో తొర్రికొండ మానస-ఫణి కుమార్ , గొల్లగూడెం పంచాయితీలో వొర్రె సాయికుమార్ - స్వాతి , అనుబత్తుల లింగ స్వామి-మానస ల వివాహా వేడుకలో జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య ,ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి షరీఫ్,ఎంపీటీసీ కమటం నరేష్,గాదె జయ,అశ్వాపురం మండల కాంగ్రెస్ నాయకులు ముత్తినేని వాసు,బొబ్బాల నాగేశ్వరరావు,అక్కిన శ్రీనివాసరావు,బిక్కసాని సత్యనారాయణ,గొల్లగూడెం మాజీ సర్పంచ్ పొడియం అనిల్ కుమార్,వలబోజు మురళీకృష్ణ,బొబ్బాల వీరన్న,దావా వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్) మండల పరిధిలోని నెల్లిపాక గ్రామం లో తొర్రికొండ అబ్బులు - సరిత దంపతుల కుమార్తె మానస - ఫణికుమార్ ల రిసెప్షన్ వేడుకలో పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రములు అందించి శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



